RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 168 శనివారం, ఏప్రిల్ 19 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH





# జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

- రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- సిఎం రేవంత్ సమక్షంలో కుదరిని ఒప్పందం

**హైదరాబాద్,ఏప్రిల్18:** జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

వివరాలు 2లో



## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- సుప్రీం తీర్పులపై కపిల్ సిబల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్18 :** సుప్రీంకోర్టు అథారిటీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడంపై

వివరాలు 2లో

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి

వివరాలు 2లో

# వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు



- రూ.800 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్
- ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.

వివరాలు 2లో

## పేదరికం నుండి బయటపడుతున్న జనం



2లో.

## గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి: కెటిఆర్



2లో.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం



**హైదరాబాద్,ఏప్రిల్18 :** హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురా నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణ గూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో

వివరాలు 2లో

# సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

- నేషనల్ హెరాల్డ్ కేసుపై బండి సంజయ్



**హైదరాబాద్,ఏప్రిల్18:** భారతదేశ రాజ్యాంగానికి సోనియా, రాహుల్ అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ మరోమారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్

వివరాలు 2లో

# ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

- రెవెన్యూ మంత్రి పొంగులేటి హెచ్చరిక



**హైదరాబాద్,ఏప్రిల్18 :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో అవకతవకలకు పాల్పడే ఎలాంటి వారినైనా ఉపేక్షించమని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.... ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో అక్రమాలకు పాల్పడితే సంబం ధిత అధికారులపై కఠిన చర్యలు

వివరాలు 2లో

# మండుటెండల్లో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు ఇవ్వరా..?

**పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి**

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా దామెర మండలం ల్యాదేళ్ళ గ్రామంలోని చెరువులో ఫిష్ బండ్ పని చేస్తున్న ఉపాది హామీ కూలీలకు నెల రోజులు కావస్తున్న నేటికి కూలీ వేతనాలు అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం దామెర మండలం ల్యాదేళ్ళ గ్రామంలో చెరువులో ఫిష్ బండ్ చేస్తున్న కూలీలతో పని వద్ద మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్‌తో కూలీలు మాట్లాడుతూ కూలీ చేసిన డబ్బులు మాకు నెల రోజులైన రాలేదని, మేము ఏట్లా బ్రతకాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మండు టెండల్లో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించ కుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కూలీలకు పెడింగ్ వేతనాలు అందించి కూలీల హక్కులను కాపాడాలని దళిత బహుజన ఫ్రంట్ చుంచు రాజేందర్ ప్రభు త్వాన్ని కోరారు.క్షేత్ర సహాయకులకు వేతనాలు చేల్లించాలి స్థాని కంగా గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తు న్న ఫిల్డ్ అసిస్టెంట్‌లకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించ కుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే ఫిల్డ్ అసి స్టెంట్‌ల కు,ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులకు వేతనాలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను,రాష్ట్ర ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోఉపాధిహామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మెర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

# వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

2009- 2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు- జప్తు చేసినట్లు- ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు- ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ధి పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ది చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టుందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఎరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ- , కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి.

# గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి: కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్18 :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదని కెటిఆర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ- నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరారు.

# రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

- **ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి**
- **పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం**

**హైదరాబాద్,ఏప్రిల్18:** తెలంగా ణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుత న్నాయని టీపీసీసీ చీఫ్ ఫైర్ అయ్యా రు. బీఆర్ఎస్‌తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలా డుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దిన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు రా అంటూ సవాల్ చేశారు. దిగజారుడు భాష రాజకీ యాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్ట్రా నికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్ ..ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్న బియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీపాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

(మొదటి పేజీ తరువాయి)

హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది -టెన్ జనపథ్ (సోనియా ఇంటి ముందు) అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ధి పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మత్సకారుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు.

# రేవంత్ సర్కార్ ఉంటుందో ..ఊడుతుందో!

- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు**

**వరంగల్,ఏప్రిల్18:** అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అస త్యపు హామీలు, ఆరు గ్యారెంటీ-లంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరో పించారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో... ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు మేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# లింగపల్లి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్18 :**హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల రైడులో దొరుకుతూనే ఉన్నాయి. తాజాగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటు చేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. తనిఖీల్లో భాగంగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్న ఓ బ్యాగుపై అధికారులు దృష్టి సారించారు.ఆ బ్యాగు పరిశీలన చేయగా.. అందులో 13 ప్యాకెట్లుగా ప్యాక్ చేసిన 12 కిలోల గంజాయి ఉన్నట్లు- రైల్వే పోలీసులు గుర్తించారు. ఇది సుమారు రూ. 6 లక్షల విలువచేసే గంజాయిగా అధికారులు తెలిపారు. దీనితో ఇప్పుడు ఈ బ్యాగును ఎవరు ఉంచారన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో గంజాయి తరలింపుకు రైలు మార్గం ఎక్కువగా ఉపయోగపడుతోందని పోలీసులు భావిస్తున్నారు. నిన్న (గురువారం) కూడా ఇదే తరహాలో దాధర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న సమయంలో, 12 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పట్టు-కున్నారు. పోలీసుల విచారణలో ఒడిశా రాష్ట్రం భరంపురా నుంచి గంజాయి తరలింపుగా ఈ ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ సమీరా బిసోయ్‌ను కూడా జీఆర్‌పీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు- అధికారులు తెలిపారు.

# రాజీవ్ యువ వికాస్ పై ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధికారులతో సమీక్ష




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చడమైనది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజివ్ యువ వికాస్ పథకం పై మండల్ లేవల్ కమిటీ ద్వారా పారదర్శకంగా యూనిట్స్ ఎంపిక జరగాలని ప్రభుత్వ నిబంధనల మేరకు రాజీవ్ యువ వికా సం పథకం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి నియుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు,బి సి వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఇ డి ఎస్ సి కార్పొరేషన్ అధికారి సురేష్,మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్యలు పాల్గొన్నారు

# జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

(మొదటి పేజీ తరువాయి)

కపిల్ సిబల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతితికి గురిచేసిందని అన్నారు. తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిజైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు, ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తుటున్న, సూపర్ పార్లమెంటు-ను నడిపిస్తున్నట్టు- ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఇందుకు ఐదు, అంతకుమించి ఎక్కువ మం ది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు- చేయాలని అన్నారు.

# భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవ ద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తిం చవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీ యుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి కాకుండానే తప్పుడు సమాచారాన్ని అప్‌లోడ్ చేసిన బిల్ కలెక్టర్ జగదీష్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేయగా.. జిల్లా పంచాయతీ అధికారి జగదీష్ ను విధుల నుంచి తొలగించారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 18 మంది లబ్ధిదారులు బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేశారనే తప్పుడు సమాచారాన్ని ఆన్‌లైన్ లో నమోదు చేశారని, దీనిపై సంబంధిత బిల్ కలెక్టర్ కు మెమో జారీ చేయగా పొరపాటు-న ఈ సమా చారాన్ని అప్ లోడ్ చేయడం అయిందని సంజా యిషి ఇవ్వడం తో ఆ బిల్ కలెక్టర్ ను ఉద్యో గాన్ని తొలగిస్తూఆదేశాలు జారీ చేసినట్టు- జిల్లా పంచాయతీ అధికారి వెల్లడించారు.

# పేదరికం నుండి బయటపడుతున్న జనం

- **కేంద్రం అనుసరిస్తున్న విధానాలే కారణం**
- **కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి**

**కర్నూలు,ఏప్రిల్18:** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు లోని గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం ప్రతి ఇంటిలోనూ కరెంటు-తో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జీలకే విద్యుత్ వినియోగించుకుంటు-న్నారు. ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం, విద్యుదుత్పత్తికి మళ్లీ అదే నీటిని వాడటం చాలా మంచి విధానం. ఈ విధమైన ఆలోచనలు, యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుంది.

# కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసిన రజాక్...



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 18:**స్థానిక సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓసి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్... కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యల పై పిఓ తో చర్చించారు. కిష్టారం ఓసి లో మాన్ పవర్ సర్దుబాటు చేయడంతో పాటుగా ముఖ్యంగా టెక్నీషియన్స్ , ఫిట్టర్లు , ఎలక్ట్రిషన్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల పలు సమస్యలు మరియు ఓసి లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు.ముఖ్యంగా ఉద్యోగులకు ఏర్పాటుచేసిన క్యాంటీన్,రెస్ట్‌హాల్‌లో సదుపాయాలు మెరుగు పరచాలని కోరారు. క్యాంటీన్ లో ఉద్యోగులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , నాయకులు హేమంత్ , దొంతిమళ్ల శ్రీనివాస్ , అఫ్రోజ్ , నజీర్ , కోటి , మురళి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహానికి రావాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ని బంజారా హిల్స్ లోని నంది నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# సుంకర నరేష్, మురళి నాయక్‌లకు ఘన సన్మానం

## మేడ్చల్ మల్కాజ్గిరి నేషనల్ బంజర మిషన్ ఇండియా అధ్యక్షులు రవిరాజ్ రాథోడ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:** తెలంగాణ హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ మరియు ఎన్.బి.ఎం.ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మురళి నాయక్ మల్కాజ్గిరి బార్ అసోసియేషన్ ట్రెజరర్ గా గెలుపొందిన సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్.బి.ఎం.ఐ తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ రవి రాజ్ రాథోడ్ ఈ ఇద్దరు ప్రముఖులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, “న్యాయవృత్తి లో భాగంగా సుంకర నరేష్ ప్రభుత్వంతో పోరాడి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై గళం ఎత్తారు. ఆయన సేవలు యువ న్యాయవాదులకు ఆదర్శప్రాయమైనవిగా నిలుస్తాయిఅనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు న్యాయవాదులు, సంఘ ప్రతినిధులు, బంధుమిత్రులు హాజరై అభినందనలు తెలిపారు. ఈ విజయాలు న్యాయ రంగంలో నూతన ఉత్సాహాన్ని నింపే విధంగా ఉందని సందర్భంగా తెలియజేశారు.

# నీలాంబరి సిల్క్ స్టోర్స్ నీ సినీతార సంయుక్త మీనన్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా :** కాప్రా పరిధిలో సాకేత్ మెయిన్ రోడ్ భవాని నగర్ డి ఆర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో నీలాంబరి సిల్క్ ఆధ్వర్యంలో నీలాంబరి పట్టు బ్రహ్మాండం నీ సినీ తార సంయుక్త మీనన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి ఈదురుగాలులకు నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి...





**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ:** చేర్యాల మండలం లోని ముస్త్యాల, పోతిరెడ్డిపల్లి, చేర్యాల పట్టణం లో ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షం ఈదురు గాలులకు ముస్త్యాల గ్రామంలో ఎండి ఇజాజ్ అతని ఇల్లు రేకులు కొట్టుకపోయి ఇంట్లో ఉన్న సామాన్లు మొత్తం వర్షానికి తడిసి వారి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది అలాగే పోతిరెడ్డి పల్లె గ్రామంలో గడ్డం నరేష్ అనే వ్యక్తికి చెందిన గేదె, దూడ, పొలం వద్ద మేపుచుండగా పిడుగు పడి మృత్యువాత పడ్డాయి ఇతనికి లక్ష రూపాయల కు పైగా నష్టం వాటిల్లింది చుట్టుపక్కల గ్రామాల్లో ఈదురుగాలలకు చెట్లు స్తంభాలు విరిగిపడ్డాయి ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం తడిసి రైతులకు తీరిన ఆవేదన మిగిల్చింది కోతకు వచ్చిన పంట మొత్తం వడ్లు రాలిపోయి రైతులకు కడగండ్లు మిగిల్చింది ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులను, మరియు నష్టపోయిన వారిని ఆదుకోవాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు

# బీసీ కాలేజీ హాస్టల్ మెస్ బిల్లులు ఇంటి అద్దె బిల్లులు, కరెంటు బిల్లులు చెల్లించాలి

## రాష్ట్ర ప్రభుత్వానికి ధనుంజయ నాయుడు ప్రత్యేక విజ్ఞప్తి

**హైదరాబాద్( మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):**తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది ఇంజనీరింగ్ / మెడికల్/ పీజీ/ ఫార్మసీ మరియు డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన 4000 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.... ఐదు నెలల బీసీ కాలేజీ హాస్టల్ మెస్ బిల్లులు, మూడు సంవత్సరాల ఇంటి అద్దెలు, ఒక సంవత్సర కాలంగా కరెంటు బిల్లులు బకాయి పడ్డారని, అటు బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలకు గురవుతున్నారని, గతంలో కూడా అనేక సందర్భాలలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చి ఉన్నామని అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారురాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ కాలేజీలు అద్దె భవనాల్లో ఉంటున్నాయని గత ప్రభుత్వము కూడా హాస్టల్ భవనాలకు అద్దె చెల్లించక నానా తిప్పలు పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుందని హాస్టళ్ల కు నిత్యజీవితావసర వస్తువుల సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో వారు నిత్యజీవితావసర వస్తువులు సరఫరా చేయలేమని అంటున్నారని దీంతో హాస్టల్స్ మూసి వేసే ప్రమాదం ముంచుకొస్తున్నద ని ఆయన హెచ్చరించారు. విదేశాలలో చదువుకునే విద్యార్థులకు ఇచ్చే స్టైఫండ్ కూడా ఇవ్వడం లేదని ఆయన వాపోయారు రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వారంరోజుల్లోగా అన్ని బకాయిలలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు



# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి లయన్స్ క్లబ్ 3000 రూపాయల ఆర్థిక సహాయం



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):**నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్‌కు చెందిన రెడపంగు శోభన్ అనారోగ్యంతో బాధపడు తుండగా, వైద్య ఖర్చుల నిమిత్తం లయన్స్ క్లబ్ తరపున రూ.3000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేదవారికి సేవా దృక్పథంతో తోడ్పాటు అందిస్తోందని చెప్పారు.ఈ సహాయం అందించడంలో సహకరించిన వల్లూరి శ్రీనివాస్, కొనతం సీతారాం రెడ్డి, బట్టు మధు ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

## ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 18 ఏప్రిల్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బండారి చందు గౌడ్ మాటాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బకాయిలు గత 4 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ కింద దాదాపు రూ.10,000 కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంత కళాశాలల యాజమాన్యాలు సైతం ఫీజు బకాయిలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేనీ పరిస్థితి ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచాక వెంటనే మొత్తం నిధులు విడుదల చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మొత్తం ఒకటేసారి విడుదల చేయాలని అన్నారు.లేనిపక్షంలో అసెంబ్లీ సమావేశాలను సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు.

# సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి

## హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్





**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతి యుతంగా పరిష్కరించి శాంతి యుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా ఒక వ్యక్తికి వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తుల సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పి నట్లయితే వివాదాలు సుహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటి సారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయ వంతం అయిందని పేర్కొన్నారు. సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంత మైందన్నారు. 2023వ సంవత్స రంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భార్యా భర్తల మధ్య తగాదాలు, తల్లి దండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఇగోలు ఏర్పడి వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని అన్నారు. వివాదాలను సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ స్థానాలలో కేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్య ప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సలర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పని చేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ 7 వ తేదీన కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయ మూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయ మూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్ధం వేణు



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 18 ఏప్రిల్:**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్ లోని ఎ ల్కతుర్తి జరిగే భారీ బహిరంగ సభ పోస్టర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్కతుర్తిలో ఈ నెల 27 న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశానిర్దేశం చేయనున్నారని,సభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు .బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలన్నారు.అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల పల్లెలకు నల్ల నీరు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. 16నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందన్నారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ మల్లు గారి రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి





**-గౌడ మహిళలను గుడి నుండి గెంటివేసి, ఈత చెట్లను తగలబెట్టిన వీడీసీ సభ్యుల్లను కఠినంగా శిక్షించాలి**
**-కల్లు గీత కార్మిక సంఘం**
**-వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**

**మనప్రజాప్రతినిధి//జనగామ:**నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, గౌడ మహిళలను శ్రీరామనవమి సందర్భంగా గుడి నుండి గెంటివేసి, గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత చెట్లను కాల్చివేసిన దుర్మార్గులను తక్షణమే అరెస్టు చేయాలని, వి డి సి లను నిషేధించాలని డిమాండు చేస్తు ఈ తెలంగాణా కల్లు గీత కార్మిక సంఘం, మరియు వ్యవసాయ కార్మిక సంఘం,ఎస్ ఎఫ్ ఐ తదితర ప్రజా సంఘాల ఆద్వర్యంలో స్తానిక పాత బస్టాండ్ వద్ద తాళ్ళ రాం పూర్ వి డి ల దిష్టి బొమ్మ ను దగ్ధం చేయడం జరిగింది,ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట్ మావో లు, మాట్లాడుతూ నిజామాబాదు జిల్లా లో వీడీసీల ముసుగులో రాజ్యాంగేతరశక్తులుగా వ్యవహరించడమే కాకుండా దళితులు బలహీన వర్గాలను సాంఘిక బహిష్కరణలకు గురి చేస్తున్నారని అన్నారు.కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారిపై వీడీసీలు తమ ఆధిపత్యాన్ని అంగీకరించి అణిగిమనిగి ఉండాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. తాము చెప్పినట్టు వినని వారిపై సాంఘిక బహిష్కరణకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం ఈ సాంఘిక బహిష్కరణ జరిగి గీత కార్మికులు నానా ఇబ్బందులు పడుతుంటే జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆ జిల్లాలోని ప్రజాప్రతినిధులుఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు? ఏప్రిల్ 6 న శ్రీరామనవమి సందర్భంగా పూజ కోసం గౌడ మహిళలు గుడికి వెళితే అవమానించి గుడి నుంచి గెంటి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తమ గోడు వినిపించుకుందామని వారు వెళితే సుమారు 150 ఈత చెట్లను తగలబెట్టారని వాటి ద్వారా ఉపాధి పొందుతున్న వారి పొట్టలు కొట్టారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు తక్షణమే ఆ గ్రామాన్ని సందర్శించి సాంఘిక బహిష్కరణ ఎత్తివేసి వీడీసీలను సమూలంగా నిషేధించాలని గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని సంఘాలు డిమాండ్ చేశారు.ఈ దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమంలో కేజీకేఎస్ చేర్యాలమండల అధ్యక్షులు అణగోని నర్సింలు, అకుల కనకయ్య,మద్దురు మండల అధ్యక్షులు పొతూగంటి లింగం,పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్, పట్టణ కార్యద్శి పచ్చిమడ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు

# గుడ్ ఫ్రైడే రోజున నీలాద్రి ఆలయ సమీపంలో మూగజీవాలకు ఆహారంగా పండ్లు ఫలాలు అందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 18:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం లో పెనుబల్లి మండలంలోని ప్రసిద్ధ నీలాద్రి ఆలయంలో నీలాద్రిశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సమీపంలోని మూగజీవాలకు పండ్లు ఫలాలు ఆహారంగా అందించారు సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ మరియు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు. డాక్టర్ మట్టా దంపతులకు మూగజీవాలపై మొదటి నుంచి ఎనలేని ప్రేమ , జాలి ఉండుట కారణంగా ఏవైనా పండుగలు, సెలవు దినాలు వచ్చినప్పుడు ఏదో ఒక ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి సమీపంలోని మూగజీవాలకు పండ్లు, ఫలాలు ఆహారంగా అందించడం వారికి అనవాతిగా వస్తూ ఉంది అదే క్రమంలో భాగంగా పెనుబల్లి మండలం నీలాద్రీశ్వరాలయానికి సమీపంలో అడవుల్లో ఉన్న మూగజీవాలకు పండ్లు ఫలాలు అందించి మూగజీవాలపై



వారికి ఉన్నటువంటి ప్రేమను ఇష్టాన్ని నిరూపించుకున్నారు. అడవిలో ఉన్నటువంటి మూగజీవాలకు ఆహారం దొరకక సమీపంలోని గ్రామాలకు పట్టణాలకు వచ్చి ఆహారం కోసం అన్వేషిస్తూ ఉండడాన్ని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులకు కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో పండ్లు ఫలాలు తీసుకునిపోయి వాటికి ఆహారంగా ఇవ్వడం జరుగుతుంది. నోరులేని మూగజీవాలకు ఆహారంగా పండ్లు ఫలాలు అందించడంలో ఎంతో సంతృప్తి ఆనందం కలుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో సత్తుపల్లి నియోజకవర్గం లోని తమపై అభిమానం ప్రేమ ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా నోరులేని మూగజీవాలకు పండ్లు ఫలాలు తాగడానికి నీరు విశాల హృదయంతో అందించి వాటిని కాపాడడానికి తమ వంతు ప్రయత్నం చేసి సహకరించాలని కోరారు ఎమ్మెల్యే దంపతుల వెంట సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల లోని నాణ్యమైన విద్య.....

**ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి మండలం:**శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆరవ తరగతి ప్రవేశం కొరకు జిల్లా పరిషత్ ఓబులాయిపల్లి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం రెడ్డి పల్లి రెడ్డిపల్లి ఓబులాయిపల్లి గిరిజన గ్రామాల్లో పర్యటించి విద్యార్థులను తల్లిదండ్రులను కలిసి ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని ఉచిత మధ్యాహ్న భోజన పథకం ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ స్కాలర్షిప్లు అందిస్తున్నారని నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం పొంది




ఉన్నత విద్యలు అభ్యసించాలని తల్లిదండ్రులను విద్యార్థులను కోరారు ఎర్రమరెడ్డిపల్లి రెడ్డిపల్లి ఓబులాయిపల్లి గిరిజన కాలనీల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సుమారు 15 మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలో ప్రవేశం కొరకు తీసుకోవడం



జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో ఆగని నిరసనలు





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 18:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో శుక్రవారం రోజు ప్రార్థనల అనంతరం ఇటీవల కేంద్రం ఏకపక్షంగా తీసుకువచ్చినటువంటి వక్ఫ బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో, పట్టణాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా తీసుకువచ్చినటువంటి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయకపోతే తమ నిరసనలను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. భారత అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి ఈయొక్క వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఆపివేయాలని సూచించిందని ఇది కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ పెద్దలు తమ వైఖరి మార్చుకుని రాజ్యాంగ విరుద్ధమైన సవరణలు రద్దు చేయాలని కోరారు నియోజకవర్గ వ్యాప్తంగా వందలాదిగా ముస్లింలు ఈ యొక్క నిరసనల్లో పాల్గొన్నారు.ఈ నిరసనలకు పలు రాజకీయ పార్టీలు , ప్రజాసంఘాలు మద్దతు కూడా ప్రకటించాయి...

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలి






**-అఖిలపక్ష ఆధ్వర్యంలో చేర్యాలలో ముస్లిం సోదరుల నిరసన ర్యాలీ**

**మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ:** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు మసీదులో ప్రార్థనల అనంతరం, ముస్లిం సోదరులు, సిపిఎం, కాంగ్రెస్,బిఆర్ఎస్ రాజకీయ పార్టీలతో కలసి ఏకపక్షంగా తీసుకువచ్చినటువంటి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని చేర్యాల మండల కేంద్రం లోని పలు గ్రామాల్లో, పట్టణాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా తీసుకువచ్చినటువంటి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయకపోతే తమ నిరసనలను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. భారత అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి ఈయొక్క వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఆపివేయాలని సూచించిందని ఇది కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ పెద్దలు తమ వైఖరి మార్చుకుని రాజ్యాంగ విరుద్ధమైన సవరణలు రద్దు చేయాలని కోరారు ఈ సందర్భంగా పట్టణంలోని వందలాదిగా ముస్లింలు ఈ యొక్క నిరసనల్లో పాల్గొన్నారు.ఈ నిరసనలకు పలు రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి...

## పెద్ది శెట్టి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల



**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం:**రేణిగుంట మండలం లోని టిడిపి సీనియర్ నాయకులు పెద్దిశెట్టి శంకర్ భార్య పి లీలావతి" స్వర్గస్థులై నారు వారి భౌతికాయానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించి స్వయంగా పాడే మోసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి.


## గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి

**ప్రజా ప్రతినిధి రేణిగుంట మండలం:** రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్ ఆధ్వర్యంలో రేణి గుంట నందు గల బెరాకా ప్రార్థనా మందిరం నందు గుడ్ ఫ్రైడే వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.తలపా దామోదరం రెడ్డి మాట్లాడు తూ ఏసుక్రీస్తు మానవాళి



కోసం ఆయన చేసిన త్యాగాన్ని స్మరించు కుంటూ జరుపుకునే అత్యంత పవిత్రమైన దినం గుడ్ ఫ్రైడే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, గుణశేఖర్, ఆసిఫ్, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరత్నం, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో ఘనంగా గుడ్ ఫ్రైడే పండుగలు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 18:**చేగుంట మండల పరిధిలోని చేగుంట, చందాయి పెట్, మక్కారాజపేట, వడియారం, పొలంపల్లి గ్రామలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. పొలంపల్లి గ్రామం లో ఉన్నా సియోను మినిస్ట్రీ పార్థన మందిరం లో పాస్టర్ రాజశేఖర్ తొలుత గుడ్ ఫ్రైడే సంకీర్తనలు ఆలపించారు. గుడ్ ఫ్రైడేను ఉద్దేశించి తాను మాట్లాడుతూ, ప్రపంచ మానవాళి కోసం,తనం ప్రాణం పణంగా పెట్టి తన స్వరక్తంతో,మనల్ని కొని మన పాపముల నుండి విడిపించేందుకు ఈ భూమి మీదకు దైవ కుమారుడైన క్రీస్తు యేసు వచ్చి సర్వ మానవాళి రక్షణ కోసం ప్రాణం పెట్టి.. మనల్ని ఈ లోక పాపముల నుండి యేసుక్రీస్తు విడిపించాడని, యేసుక్రీస్తు వారు సిలువపై పలికిన చివరి ఏడు మాటలు ఆయన సంఘంలో భోదించాడు. మన నుండి ఏమి ఆశించకుండా, మన మనస్సు మార్చుకోమని చెప్పిన గ్రంథం, పాపాలను విడిచి పెట్టి సత్యంలో నడవాలని బోధించిన సత్య వాక్యం, బైబిల్ అని సుదర్శనం అన్నారు,. అందరూ మారుమనస్సు పొంది బైబిల్ మార్గంలో నడవాలని ఈ సందర్భంగా అన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**మండల కో ఆర్డినేటర్ జుకంటి రాజగౌడ్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, / నర్సింగ్ ఏప్రిల్ 18:** పేదల సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ యే, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నార్సంగి మండల ఇంచార్జ్ జూకంటి రాజా గౌడ్




పేర్కొన్నారు. జై బాబు, జై భీమ్,జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా నార్సింగ్ మండల్ భీమ్రావుపల్లిలో నార్సంగ్ మండల ఇంచార్జ్ జూకంటి రాజా గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వాడవాడ,ఇంటింటికి, తిరుగుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణకై అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్, గ్రామ అధ్యక్షులు కుమార్, రాములు,ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, మాజీ టెలికాంబోర్డు మెంబర్ రాజేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్,మైనారిటీ నాయకులు నదీమ్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుర్మ లక్ష్మి, గ్రామ యువత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ధ

## వజ్రోత్సవ సభ ప్రచారం జోరు గా

**-మున్సిపల్ మాజీ చైర్మన్ అంకుగారి స్వరూపారాణి, జిల్లా రైతుబంధు నాయకులు శ్రీధర్ రెడ్డి**



**మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ:**జనగామ నియోజకవర్గ శాసన సభ్యులు & బీ ఆర్ ఎస్ పార్టీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాను సారం ఈరోజు చేర్యాల పట్టణంలోని ఒకటవ, వార్డులో చలో వరంగల్ భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ ఈనెల 27 ఏప్రిల్ 2025 ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డులో జరిగే బహిరంగ సభకు వార్డు ప్రజలను తరలించుటకు తెలంగాణ స్ఫూర్తిని చాటుదాం అని ప్రతి ఇంటి గోడకు వాల్ పోస్టర్లు అతికించుకుంటూ మాజీ మున్సిపల్ చైర్మన్ & జిల్లా రైతుబంధు నాయకులు అంకు గారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు పట్టణ కార్యదర్శి%ద% వార్డ్ అధ్యక్షుడు బురగోని తిరుపతి గౌడ్ ఇంటింటికి తిరుగుతూ వరంగల్ సభను విజయవంతం చేయుట కొరకు వాల్ పోస్టులు అతికించారు ప్రతి ఇంటి గడప నుంచి స్త్రీలు యువత ముందుకు వచ్చి విజయవంతం చేయుటకు తన వంతు కృషి చేస్తామని వార్డులోని ప్రజలు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి మంచాల కొండయ్య, బురగోని వాణి గౌడ్, తదితరులు పాల్గొన్నారు